క్లుప్తంగా

చెత్త సేకరణ కేంద్రానికి స్థలం పరిశీలన



చెత్త సేకరణ కేంద్రం స్థలాన్ని పరిశీలిస్తున్న డీపీవో నారాయణరెడ్డి

నాగులుప్పలపాడు: గ్రామ పంచాయతీలు ఆదాయం పెంచుకోవడానికి చెత్త నుంచి సంపద తయారీ మంచి మార్గమని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి తెలిపారు. నాగులుప్పలపాడులో చెత్త సేకరణ కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని బుధవారం అధికారులతో కలిసి డీపీవో పరిశీలించారు. చెత్త సేకరణ కేంద్రం ఏర్పాటుకు స్థలం సరిపోకపోవడంతో మరికొంత స్థలాన్ని ఏర్పాటు చేయాలని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుమారి, అధికారులు పాల్గొన్నారు.

రూ.60 వేల ఆర్థికసాయం

కందుకూరు అర్బన్: కందుకూరు అంకమ్మతల్లి దేవాలయంలో అర్చకులు రవి కుటుంబానికి రూ.60 వేల ఆర్థికసాయాన్ని ఆలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు బుధవారం అందజేశారు. కమిటీ సభ్యుడు తల్లపనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్చకులు రవి కుమారుడు అనిల్ మరణించాడని, వారి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఎమ్మెల్యే సూచన మేరకు ఆర్థిక సాయం అందజేశామన్నారు.

సెల్‌టవర్ నిర్మాణంపై నిరసన

పామూరు: పామూరు అంకాళమ్మవీధి గడ్డమీద నివాసగృహాల సమీపంలో ఏర్పాటుచేయనున్న సెల్‌టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కాలనీవాసులు బుధవారం నిరసన చేపట్టారు. సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని, టవర్ ఏర్పాటుతో సమీప నివాస గృహాలకు చెందిన ప్రజలు వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.

ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం తప్పనిసరి



మాట్లాడుతున్న కమిషనర్ నారాయణరావు

కనిగిరి రూరల్: ప్లాస్టిక్ ఫ్లెక్సీ, కవర్ల నిషేధం శుక్రవారం నుంచి పూర్తి స్థాయిలో అమలు జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఫ్లెక్సీ దుకాణాల యజమానులకు, వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఫ్లెక్సీలను తయారు చేయడం, నిల్వ ఉంచినా జరిమానాలు విధిస్తామన్నారు. ప్లాస్టిక్ బ్యానర్లు, సింగిల్ యూజ్ కవర్ల నిషేధం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

పొలాలకు సాగర్ నీరు ఇవ్వాలి

జె.పంగులూరు: పొలాలకు సమృద్ధిగా అందే వరకు సాగర్ నీటిని ఇవ్వాలని, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు కోరారు. గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల, ప్రస్తుతం మెట్టపైర్లు మొక్కజొన్న మిర్చి పంటలు బెట్టకు వస్తున్నాయని, ఇప్పుడు నీటి అవసరం ఎంతో ఉందన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, సాగు చేసిన రైతులు ఇప్పుడు పంటలకు సాగునీరు సక్రమంగా ఇవ్వకపోతే పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. మండల పరిధిలోని తూర్పు కొప్పెరపాడు, తక్కెళ్ళపాడు, చందలూరు, నూజెళ్లపల్లి, కొండమూరు తదితర గ్రామాల్లో మిర్చి, మొక్క జొన్న సాగుచేసే పొలాలకు ప్రస్తుతం నీటి అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో సుమారు 2500 ఎకరాల్లో మిర్చి సాగు చేశారని సుమారు 2000 ఎకరాల్లో మొక్కజొన్న కూడా సాగు చేశారని తెలిపారు. తక్షణం ఈ పంటలకు సాగరు నీరు అవసరం అని తెలిపారు. ఎన్ఎస్పీ అధికారులను అడిగినప్పుడు బుధవారం నుంచి 300 క్యూసెక్కుల నీటిని పమిడిపాడు మేజర్‌కు ఇస్తున్నామని తెలిపారు.











ఘనంగా ఏర్పాట్లు

నేడు భారత గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో భారీ ఏర్పాట్లు చేశారు. బుధవారం కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు కవాతు, గౌరవ వందనం, శకటాలు, తదితరాలపై రిహార్సల్స్ చేశారు. సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.

- సాక్షి, ఒంగోలు



అర్హులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

చీమకుర్తి: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సంతనూతలపాడు నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ కే రమేష్‌నాయుడు పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం చీమకుర్తి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో రమేష్ నాయుడు మాట్లాడారు. ఓటరుగా నమోదైన ప్రతి పౌరుడు ప్రలోభాలకు గురికాకుండా మంచి ప్రజాస్వామ్య పాలన కోసం మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. తొలుత నూతనంగా ఓటు హక్కు పొందిన ఓటర్లకు గుర్తింపు కార్డులు అందించారు. అనంతరం చీమకుర్తి పట్టణంలో ర్యాలీ నిర్వహించి జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేశారు. చీమకుర్తి, సంతనూతలపాడు తహసీల్దార్లు పిన్నిక మధుసూదన్‌రావు, ఎస్.శ్రీనివాసరావు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో...

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో విద్యార్థులు, అధికారులు, స్థానికులతో బుధవారం ప్రతిజ్ఞ చేయించారు. సంతనూతలపాడు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొత్తపట్నంలో ప్రతిజ్ఞ చేస్తున్న అర్జున్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది

కొత్తపట్నంలో...

కొత్తపట్నం: ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు ఆయుధం లాంటిదని డిప్యూటీ తహసీల్దార్ అర్జున్‌రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేసుకుంటూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉందని, ప్రతిఒక్కరూ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటు వినియోగించుకోవడం వలన సుపరిపాలన అందించే అవకాశం ఉందన్నారు. అనంతరం ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్వేయర్ బాబూరావు, సీనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, రామసుబ్బారావు, కల్పన, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో ర్యాలీలో పాల్గొన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్‌నాయుడు

అభివృద్ధి పనుల ప్రారంభం

చీమకుర్తి: మండలంలోని బూదవాడ పంచాయతీ మర్రిచెట్లపాలెంలో రూ.20 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించిన సైడు కాలువలను ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎస్టీకాలనీ వాసులు కమ్యూనిటీ హాలు నిర్మించాలని విజ్ఞప్తి చేయడంతో రూ.10 లక్షలతో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని ఎంపీపీ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ జెండ్రాజుపల్లి మరియమ్మ, ఎంపీటీసీ చిన్నపురెడ్డి సుశీల పాపిరెడ్డి, సంజీవరెడ్డి, ఏఈ వీరాంజనేయులు, స్థానికులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో గతంలో ఉన్న స్వామి విగ్రహం ప్రదేశంలో దాతల సహకారంతో గ్రానైట్ రాయితో తయారు చేసిన నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు దాతలు చందాలు వేసుకుని దాదాపు రూ.16 లక్షల ఖర్చుతో మహా బలిపురంలో గ్రానైట్ రాయితో స్వామి విగ్రహాన్ని తయారు చేయించి ఆలయం వద్దకు తీసుకువచ్చారు. ఈ నెల 27 వరకు మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నారాయణస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి పర్యవేక్షణలో పూజలచేశారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

సీఎస్‌పురం: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ డి. ఈశ్వరమ్మ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకం సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఏఏ గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి, ఎంత మంది కూలీలు పనులకు వస్తున్నారు, మస్టర్లు వేసే విషయంలో ఏవైనా అక్రమాలు జరుగుతున్నాయా, బిల్లుల చెల్లింపులో పరిస్థితి ఎలా ఉంది తదితర వాటి గురించి సమీక్షించారు. పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు సకాలంలో మీటింగ్‌కు హాజరు కాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీల్డ్ వెరిఫికేషన్, మస్టర్లు సేకరణ, మస్టర్లు ఆన్‌లైన్ చేయించడం తదితరాలలో నిర్లక్ష్యం వహించిన పలువురు టెక్నికల్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఓ సుబ్బారావు, ఈసీ శివన్నారాయణరెడ్డి, టీఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

ఉల్లాసంగా ఆటల పోటీలు

హనుమంతునిపాడు: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమంతుపాడు జిల్లా పరిషత్, మహమ్మదాపురం, వాలిచర్ల, సీతారాంపురం, ముప్పాళ్లపాడు, నందనవనం, వాలిచర్ల ,పెద్దగొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల ఆటల పోటీలు నిర్వహించారు.కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, ఖోఖో, బ్యాడ్మింటన్, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

వివాహానికి హాజరైన బాలినేని



వధువును ఆశీర్వదిస్తున్న బాలినేని, బూచేపల్లి, టీజేఆర్, నాయకులు

చీమకుర్తి: పేర్నమిట్టలో వైఎస్సార్ సీపీ నాయకుడు కత్తినేని శ్రీనివాసరెడ్డి కుమార్తె సుస్మిత వివాహానికి వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు బుధవారం హాజరై ఆశీర్వదించారు. వధువుకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, చీమకుర్తి, సంతనూతలపాడు జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, దుంపా రమణమ్మ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌కు స్థల పరిశీలన



డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

పామూరు: పామూరు గ్రామ పంచాయతీకి డంపింగ్ యార్డ్ కోసం మండలంలోని నుచ్చుపొద పంచాయతీ పరిధిలోని చిలకపాడు వద్ద సర్వే నంబర్ 6/1లో స్థలాన్ని తహసీల్దార్ బీఆర్ఎల్వీ ప్రసాద్, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం నెల్లూరురోడ్‌లో ఉన్న డంప్‌యార్డ్‌ను మరో ప్రదేశంలోకి తరలించేందుకు ప్రత్యామ్నాయ స్థలం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షేక్.నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఇర్రి క్రిష్టారెడ్డి, సర్వేయర్ వేణు ఉన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
సుజాత నగర్ బ్రాంచి-41027, సర్వే నెం.253, డీనెం.4-331 (4), మంగమూరు రోడ్డు, ఒంగోలు-523002. ఫోన్: 79933 25877, 99894 77398

లాకరు నోటీసు

ఈ క్రింది తెలుపబడిన వ్యక్తులు లాకరు సౌకర్యము వినియోగించుకుని అద్దె బకాయిలు చెల్లించలేదు మరియు పలుమార్లు ఇచ్చిన నోటీసులకు స్పందించలేదు. కావున, వారికి లేదా వారికి సంబంధించిన వారికి ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా **తేది.27.02.2023 తేది సోమవారం** లోపు అద్దె బకాయిలు చెల్లించి తగు రశీదు పొందవలెను. లేనిచో, బ్యాంకు వారు అట్టి లాకర్లను పగులకొట్టి (Break Open) బ్యాంకు బకాయిలు మరియు బ్రేక్ ఓపెన్ ఛార్జీలు నిమిత్తము తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

లాకరు నెం.	వినియోగదారుని పేరు మరియు చిరునామా	అద్దె బకాయి 02.04.2022 నాటికి
70407933648 నెం. 1/53	శ్రీ పేర్ల వెంకటేశ్వర రావు, తండ్రి. సత్యనారాయణ, డి.నెం.37-1-99, ట్రంక్ రోడ్డు, ఒంగోలు-523001.	రూ. 12,543/-

తేది : 25.01.2023
స్థలం : ఒంగోలు
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్, సుజాత నగర్ బ్రాంచి

ఉత్తమ బీఎల్‌ఓగా జయలక్ష్మి



సీఎస్ నుంచి అవార్డు స్వీకరిస్తున్న జయలక్ష్మి

ఉలవపాడు: రాష్ట్రస్థాయిలో ఉత్తమ బీఎల్‌ఓగా 230 పోలింగ్‌స్టేషన్ బీఎల్‌ఓ ఎం జయలక్ష్మి ఎంపికైంది. 100 శాతం ఫారమ్ 6బీ క్లెయిమ్స్ నమోదు చేసినందుకు ఈ పురస్కారానికి ఎంపికైంది. బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, చీఫ్ ఎలక్టోరల్ అధికారి ఎంకే మీనా చేతుల మీదుగా పురస్కారం అందుకుంది. జయలక్ష్మిని తహసీల్దార్ మహ్మద్ హుసేన్, సర్వేయర్ శ్రీనివాసరావు, సిబ్బంది అభినందించారు.

లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

గుడ్లూరు: ముందుపోతున్న లారీని వెనుక నుంచి మినీ లారీ ఢీ కొనడంతో మినీ లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన మండలంలోని జాతీయ రహదారిపై తెట్టు-శాంతినగర్ గ్రామాల మధ్య మంగళవారం అర్ధరాత్రి జరిగింది. వివరాలు.. చెన్నై నుంచి రొయ్యల లోడుతో విజయవాడ వైపుకు వెళుతున్న మినీ లారీ శాంతినగర్ దాటగానే డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో అదుపు తప్పి ముందు పోతున్న కంటైనర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది, దీంతో లారీ డ్రైవర్ రామచంద్రకు తీవ్ర గాయాలు కావడంతో కావలి వైద్యశాలకు తరలించారు. లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

ఒంగోలు డివిజన్
9010224456 9010357744
9010202762 9010202856
Office mail : sakshiongads@gmail.com

అలరించిన మువ్వన్నెల జెండా



మార్టూరు సెంటర్‌లో త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మార్టూరు: జాతీయ రహదారిపై బుధవారం 300 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక శ్రీ హర్షిణి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 300 అడుగుల పొడవుగల త్రివర్ణ పతాకాన్ని పాఠశాల నుంచి స్టేట్ బ్యాంక్ సెంటర్ వరకు ప్రదర్శనగా తరలించి సెంటర్‌లో మానవ హారాన్ని నిర్వహించారు.

పేకాట శిబిరంపై దాడి

బల్లికురవ: పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో అద్దంకి ఎస్ఈబీ ఎస్సై కె. శ్రీనివాసరావు బుధవారం దాడులు నిర్వహించారు. కొప్పెరపాడు నుంచి కొమ్మినేనివారిపాలెం వెళ్లే రోడ్డులో చెరువు కట్టపై పేకాట ఆడుతుండగా 6 గురు జూదరులను 4 బైకులను రూ. 2510 నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఆడపిల్లల సంరక్షణకు కృషి చేయాలి

పొన్నలూరు: సమాజంలోని ఆడపిల్లల సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.రమాదేవి కోరారు. జాతీయ బాలికా వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పొన్నలూరు జెడ్పీ పాఠశాలలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డలను చదివిద్దాం.. బతికిద్దామనే నినాదంతో ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాష్ట్రంలోని మహిళల భద్రతకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు కె.అనూరాధ, పి.మధురవాణి, ఎస్‌కే గౌసియాబేగం, బి.మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

వలేటివారిపాలెం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ రవికుమార్ బుధవారం తనిఖీ చేశారు. తొలుత పోలినేనిచెరువు ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయుల పనితీరు రికార్డులను పరిశీలించారు. అనంతరం గరుకుపాలెం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కాకర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం సక్రమంగా పెడుతున్నారా లేదా పరిశీలించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఒంగోలు మెయిన్-I బ్రాంచ్
ఎ.ఆర్.ఎన్ కాంప్లెక్స్, కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా. ✆ 8331015732

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు [illegible] ... సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible] ... తేది 27-02-2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ... [illegible]

ఇ-వేలం తేది & సమయం: 27-02-2023, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఒంగోలు-1 బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0002536కు తేది: 24-02-2023, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

1 [illegible] తేది. 24-01-2023 నాటికి బకాయి మొత్తం: రూ.61,82,129/- + తదుపరి వడ్డీ, ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్సులు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: [illegible] ... 68 చ.గ.లు మరియు అందులోని 232 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు ఇతర సివిల్ వర్క్స్ యావత్తు ... [illegible]
రిజర్వు ధర: రూ. 4,85,000/- ధరావత్తు సొమ్ము: రూ. 48,500/-

2 [illegible] తేది. 24-01-2023 నాటికి బకాయి మొత్తం: రూ.90,07,994/- + తదుపరి వడ్డీ, ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్సులు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: [illegible] ... సర్వే నం. 211, ప్లాట్ నం. 21, డాక్యుమెంట్ నెం. 5462/2006 ప్రకారం ... 222.12 చ.మీ.లు లేదా 265.65 చ.గ.లు భూమి మరియు అందులోని బిల్డింగ్, నిర్మాణాలు యావత్తు. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 22 ... [illegible]
రిజర్వు ధర: రూ. 18,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,80,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఒంగోలు మెయిన్ బ్రాంచ్, చీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331015732
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌సైట్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222
తేది: 25-01-2023, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్